

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 28 అక్టోబర్ 2024 4 పేజీలు




# అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో..!






## - 102 వాహనము బాలింతలకు వరం!



**సూర్య రాజంపేట**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 102 వాహనలు బాలింతలకు వరం అని అమ్మకు అత్మీయతతో బిడ్డకు ప్రేమతో... అనే నినాదంతో ప్రభుత్వం 102 వాహనాన్ని ప్రారంభించింది. ఈయొక్క వాహనాన్ని ఎంతోమంది బాలింతలు రవాణా సౌకర్యానికి ఉపయోగించుకుంటున్నారు. 102 వాహనంలో పైసా ఖర్చు లేకుండా ఉచితంగా సేవ చేస్తు బాలింతలను ప్రతి రోజు వారి వారి గ్రామలకు వెళ్ళి తీసుకొనివచ్చి కామారెడ్డి జి.జి.హేచ్. ఎర్రపహడ్. పీహెచ్, రామారెడ్డి పీహెచ్‌లలో చెకప్ చేపించి మళ్ళి తిరిగి వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. 102 వాహనము బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గర్భిణీ స్త్రీలను ప్రసవ అనంతరం తల్లి బిడ్డలను వారి ఇంటికి తీసుకు వెళ్ళడానికి 102 వాహన సౌకర్యాన్ని ఎంతగానో ఉపయోగించుకుంటున్నారు. గర్భం దాల్చిన నుండి వారి గ్రామలలో ఉన్నటువంటి ఆశా కార్యకర్తల ద్వారా కామారెడ్డి, రామారెడ్డి, ఎర్రపహడ్, రాజంపేట్, సదాశివనగర్ ప్రభుత్వ హస్పిటల్‌కి తీసుకువచ్చి రక్త పరీక్షలు, చెకప్లు చేపించి వారి వారి గ్రామాలకు తీసుకు వెళ్ళడం జరుగుతుంది. అంతే కాకుండా 102 సేవలు 24 గంటలు అందుబాబులో ఉంటుంది. 102 సేవలు గర్భిణీ స్త్రీలు, కుట్లు ఇప్పించుకోవడం, ప్రసవ అనంతరం ఇంటికి చేర్చుట ఈ సేవలు అందరు ఉపయోగించుకోవాలని కామారెడ్డి ప్రభుత్వ హస్పిటల్ సూపరిండెంట్ డా.ఫారిదా, కామారెడ్డి జిల్లా 102 ప్రోగ్రాం మేనేజర్ మధుకుమార్, ఈ ఎం.ఈ తిరుపతి కోరారు. 102 సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, 102 సేవలు అందరు వినియోగించుకోగలరని 102 వాహన పైలట్స్ శ్రావణ్ కుమార్, స్వామి, దళపతి, మహేష్‌లు తెలిపారు.

## భారత్‌ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ కల

- రాబోయే కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కైవసం 2లో..
- ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



## కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ బదిలీ

**సూర్య కామారెడ్డి**

- వరంగల్ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- బాధ్యతలు చేపట్టిన 9 నెలలలోనే బదిలీ
- ఇందిరమ్మ కమిటీల ఏర్పాట్ల గొడవతోనే బదిలీ వేటు

2లో..




## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

•డిచ్ పల్లి •సిరికొండ •ధర్పల్లి •నిజామాబాద్ ( సౌత్ ) •నిజామాబాద్ ( నార్త్ ) •నిజామాబాద్ రూరల్ ఆర్.సి. •నిజామాబాద్ అర్బన్ ఆర్.సి. •ఇందల్వాయి •బాల్కొండ మండలం •నందిపేట్ •వేల్పూర్ •భీంగల్ •జక్రాన్‌పల్లి •ఎర్గట్ల •ముప్కాల్ •డొంకేశ్వర్ •ఆలూర్ •వర్ని •రుద్రూర్ •చందూర్ •మోస్రా •సలూర •పోతంగల్

**కామారెడ్డి జిల్లా**

•బిచ్కుంద •జుక్కల్ మండలం•మద్నూర్ •నిజాంసాగర్ •పిట్లం •నసరుల్లాబాద్ •పెద్ద కొడపగల్ •డోంగ్లీ •మహమ్మద్‌నగర్ •కామారెడ్డి మండలం •దోమకొండ •రామారెడ్డి •తాడ్వాయి•పాల్వంచ •ఎల్లారెడ్డి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 72070 10600, 98491 10524

# జిల్లాకు చేరుకున్న బీసీ కమిషన్ బృందం

## - ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం



**సూర్య నిజామాబాద్**

తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఉమ్మడి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్న తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఆదివారం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద బీ.సీ కమిషన్ బృందానికి జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి విచ్చేయగా అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా అధికారులతో భేటీ అయ్యి స్థానిక పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. అనంతరం బీసీ కమిషన్ బృందం సభ్యులు శ్రీజ్ఞాన సరస్వతి దేవస్థానం సందర్శన కోసం బాసర పుణ్యక్షేత్రానికి వెళ్లారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణను పూర్తి చేసుకుని తిరిగి నిజామాబాద్ కు చేరుకోనున్న బీ.సీ కమిషన్ బృందం స్థానికంగా రాత్రి బస చేయనుంది. ఈ నెల 29 మంగళవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి అభిప్రాయ సేకరణ జరుపనున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు, మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల దామాషాపై తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా కమిషన్ కు నివేదించవచ్చని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. స్వాగతం పలికిన వారిలో బీసీ అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# దీపావళీ ఎందుకు జరుపు కుంటారు?



**- కవి, వైద్య లెక్చరర్ ఉమాశేషారావు**

**సూర్య సదాశివనగర్**

రావణసురునితో జరిపిన యుద్ధంలో విజయం పొందిన శ్రీరామచంద్రుడు సతీసమేతంగా అయోధ్యకు విచ్చేస్తాడు. ఆ రోజు అమావాస్య అయోధ్య అంతా చీకట్లతో నిండి ఉంటుంది. దాంతో శ్రీరామునికి స్వాగతం పలికేందుకు అయోధ్యా వాసులు దీపాలను వెలిగించి అమావాస్య చీకట్లను పారద్రోలుతారు. ఆనాటి నుంచి దీపావళి పండుగను మనం జరుపుకుం టున్నాం. ఇక రెండవ కథగా నరకాసుర సంహారాన్ని చెప్పుకుందాం. ప్రాద్యోషపురానికి రాజు నరకాసురుడు బ్రహ్మ దేవుని నుంచి పొందిన వరగర్వంతో నరకాసురుడు దేవతలను, మహర్షులను నానా ఇబ్బందులుపెడుతుంటాడు. నరకాసురుని ఆగడాలు శృతిమించడంతో సత్యభామసమేతుడైన శ్రీకృష్ణు డునరకాసురుని సంహరిస్తాడు. నరకాసురుని పీడ విరగడవ్వ డంతో ప్రజలు దీపాలు వెలిగించి పండుగను జరుపుకున్నారు. ఆ పరంపర నేటికీకొనసాగుతు న్నది. మూడవకథగా పాలముద్రం నుంచి శ్రీమహాలక్ష్మిదేవి ఉ ద్భవించిన వృత్తాంతాన్నితెలుసు కుందాం. మరణాన్ని దరిచేర్చని అమృతం కోసం దేవ దానవులు పాల సముద్రాన్ని చిలుకుతుండగా రోజు లక్ష్మి దేవి ఉద్భవించింది. సకల అష్టై శ్వర్యాలను ప్రసాదించే లక్ష్మీ దేవికి దీపావళి నాటి సాయంత్రం హిందువులు ప్రత్యేక పూజలు చేస్తారు. నాలుగవ కథ గా భారతంలోని ఇతివృత్తాన్ని చెప్పుకుందాం. కౌరవులు సా గించిన మాయాజూదంలో ఓడినపాండవులు పదమూడేళ్ళు వనవాసం, ఒక సంవత్సర కా లం అజ్ఞాత వాసం సాగించి త మ రాజ్యానికి తిరిగి వస్తారు. ఆ సందర్భంగాప్రజలు దీపాలు వెలిగించి వారికి స్వాగతం పలుకుతారు.ఇక చివరిదైన ఐదవ వృత్తాంతంగా మన రై తుల గురించితెలుసుకుందాం. గ్రామీణ ప్రాంతాలలో పంట చే తికి వచ్చేసందర్భాన్ని పుర స్కరించుకుని అన్నదాతలు దీపావళి పండుగను చేసుకుంటారు. మంచి పంట దిగుబడిని అందించినందుకు ఇష్టదై వానికి కృతజ్ఞతగా ప్రత్యేక పూజలు చేసి పండుగ జరు పుకుంటారు.

## గ్రంథాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

**సూర్య రెంజల్**

గ్రంథాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తప్పవని జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. గ్రంథాలయంలో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, యువతకు అవసరమయ్యే కొత్త పుస్తకాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని పరిశీలించి, నూతనంగా గ్రంథాలయం మంజూరైన భవనాన్ని నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. గ్రంథాలయ నిర్మాణ పనులను వేగవంతం అయ్యేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చువార్ నితిన్, నాయకులు పోచయ్య, కృష్ణ, సల్మాన్, శివ తదితరులు ఉన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్య కామారెడ్డి**



యోగాతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం యోగా భవన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా యోగ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు యోగ శిక్షకులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగ సర్వరోగ నివారిణి అని అన్నారు. దేశ విదేశాలలో యోగాకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం యోగా దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. అనంతరం యోగ సాధకులు చేసిన విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. యోగ భవన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పైడి రామ్ రెడ్డి, యోగా గురువు అంజయ్య, బండి రాములు ,రఘు, లద్దూరి లక్ష్మీపతి యాదవ్, సిద్దా గౌడ్ ,మున్నూరు కాపు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెట్టి గాడి అంజయ్య, నర్సింలు, శ్రీనివాస్ ,లక్ష్మణ్ విద్యార్థులు, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల త్యాగాలను స్మరిస్తూ నివాళులు

**సూర్య మోర్తాడ్**



తెలంగాణ ఏర్పాటు కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా ప్రాణ త్యాగం చేసిన ఉద్యమకారుల త్యాగాలను స్మరిస్తూ అమరవీరుల స్తూపం వద్ద పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు వై. నర్సయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరవీరుల బలిదానాలతో, తెలంగాణ కళాకారులు, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలను తుంగలో తొక్కిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నర్సయ్య డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా కొన్ని డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్స్ సౌకర్యం, ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాల్లో 20 శాతం కోట కేటాయించాలన్నారు. అంతేకాకుండా 250 చదరపు అడుగుల ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. డిమాండ్ చేసిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి.దశరథ్, ప్రధాన కార్యదర్శి బాబురావు, కోశాధికారి రాజారాం, కార్యదర్శి మామిడి గంగాధర్ పాల్గొన్నారు

## సైకిల్ యాత్ర చేపట్టిన ఇంగ్లాండ్ దేశస్థుడు

**సూర్య కామారెడ్డి**

ఇంగ్లాండ్ దేశస్థుడు భారతదేశంలో సైకిల్ యాత్రను కొనసాగిస్తున్నాడు. ఢిల్లీ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టాడు. ఇంగ్లాండుకు చెందిన పీటర్సన్ సైకిల్ పై భారతదేశంలో పర్యటిస్తున్నాడు. భారత దేశస్థులు తన సైకిల్ యాత్రలో టీ బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నారని తెలిపారు. తాను సైకిల్పై ప్రస్తుతం ధనుష్కోటికి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. తాను గత ఏడాది కూడా ఇండియాలో సైకిల్ పై చాలా ప్రాంతాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. కామారెడ్డిలోసూర్య తో ఆదివారం ఆయన మాట్లాడారు. సైకిల్ యాత్ర ఇండియాలో ఎంతో మంచిగా ఉంటుందని ఇక్కడి ప్రజలు చాలా మంచి వారని ఆయన తెలిపారు.

## భారత్ ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ కల

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని 15 వ వార్డుకి చెందిన తెరాస నాయకుడు భూమేష్ యాదవ్ తో పాటు 21 మంది కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా కాషాయ కండువా కప్పుకొని బీజేపీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ., భారత్ ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ కల అని, వికసిత భారత్ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. గత 10 ఏళ్ళ కాలంలో బీజేపీ కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు అన్ని ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం అయ్యిందనీ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అయ్యి 2 నెలలు కాక ముందే 10 కోట్ల మంది బీజేపీ లో సభ్యులుగా చేరారనీ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి లోని అన్ని వార్డులు బీజేపీ గెలిచి ఛైర్మెన్ బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ బదిలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత అధికారులు బదిలీ చేశారు. ఆమె బాధ్యతలు చెప్పిన 9 నెలల లోపే బదిలీ కావడం వెనుక ఇటీవల నియమి ంచిన ఇందిరమ్మ కమిటీల ఏర్పాట్ల గొడవే కారణమని భావిస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాతను వరంగల్ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వు లు వచ్చాయి. ఆమె స్థానంలో ఇంకా ఎవరిని ప్రభుత్వం నియమిం చలేదు. ఫిబ్రవరి 15న కామారెడ్డి మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టింది. విధి నిర్వహణలో కమిషనర్ కొంతమంది ప్రజా ప్రతినిధుల ఒత్తిడిలకు తలవంచక పోవడమే బదిలీకి కారణం అని తెలుస్తుంది. ఇంది రమ్మ కమిటీలో టిఆర్ఎస్ కౌన్సిలర్ ఇచ్చిన పేర్లు కాకుండా కాంగ్రెస్ నాయకుల పేర్లు రావడంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే. జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన పేర్లను ఫైనల్ చేశామని కమిషనర్ చెప్పడం బదిలీకి కారణమని చర్చ జరుగుతుంది. మరోవైపు కొత్తగా కామారెడ్డి కమిషనర్గా ఎవరు వస్తారు అనే చర్చ జరుగు తుంది. కామారెడ్డిలో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్కు చెందిన కౌన్సి లర్లు ఉండడంతో పాటు స్థానికంగా బిజెపి ఎమ్మెల్యే ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తోపాటు బీఆర్ఎస్కు చెందిన కౌన్సిలర్లు ఉండడం వల్ల కమిషనర్గా వచ్చే వారికి మూడు పార్టీల వారి నుంచి ఒత్తిడిలు ఉంటాయని భావిస్తున్నారు.

## నిరుపమాయంగా మారిన మండల వ్యవసాయ అధికారి కార్యాలయం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి కార్యాలయం, వ్యవసాయ గిడ్డంగి శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారింది. మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన 2009 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర మంత్రి షబ్బీర్ అలీ 5 లక్షల రూపాయల నిధులతో మండల వ్యవసాయ అధికార కార్యాలయాన్ని నిర్మించారు. కాలక్రమమైన వ్యవసాయ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో, మండల వ్యవసాయ అధికార కార్యాలయాన్ని తాత్కా లికంగా మండల రైతు వేదికలో ఏర్పాటు చేశారు. దీంతో వ్యవసాయ సమ స్యలు తెలపడానికి వచ్చే రైతులకు వ్యవసాయ కార్యాలయం లేకపోవ డంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కలుగజేసుకొని శిథిలావస్థకు చేరిన వ్యవసాయ కార్యాలయాన్ని నేలమట్టం చేసి నూతనంగా వ్యవసాయ కార్యాలయాన్ని గిడ్డంగిని నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

## జంగమ సమాజాన్ని అభివృద్ధి దిశ లో నడిపించాలి

**- జంగమ సమాజ్ స్వామీజీలు**

**సూర్య, ఎల్లారెడ్డి ఐటమ్**




ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ బిందర్ లో ఆదివారం జిల్లా జంగమ సమాజం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి కద్ గావ్,బిక్నూర్ , మటాల నుండి జంగమ సమాజం గురువులు పాల్గొన్నారు జిల్లా స్థాయి జంగమ సర్వసభ్య సమావేశం లో.జంగమ స్వామీజీ లు మాట్లాడారు. వారు మాట్లాడుతూ జంగమ సమాజం కు కమ్యూనిటీ హాలు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరాలని తెలిపారు మండల,జిల్లా,రాష్ట్ర టాపర్,పదవ తరగతి, ఇంటర్,డిగ్రీ,టాప్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు మరియు త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థులకు సన్మానించారు .ఈ మధ్యనే ప్రభుత్వ పరంగా ,ఉపకార వేతనాలు. అందించే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని తెలిపారు, ఈ సందర్భంగా తెలిపారు అనంతరం జంగమ సమాజం గురువులు జంగమ విద్యార్థులకు , ఉద్యోగులకు సన్మానం చేశారు జంగమ సమాజ నాయకులు స్వామీజీ లకు జిల్లా జంగమ నాయకులు శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సుభాష్ అప్ప, జంగం సంగఅప్ప, ఈశ్వరప్ప, శంభు లింగం, శేఖర్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

## - సిపిఎం మహాసభలో రాష్ట్ర నాయకులు




**సూర్య నిజామాబాద్**

కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలను తీసుకురావడంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి. జ్యోతి ఆరోపించారు. కేంద్రం మతోన్మాద దాడులను పెంచుతూ నిమ్న వర్గాలపై దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఆదివారం సిపిఎం 23వ జిల్లా మహాసభలో ప్రతినిధుల సభ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహా సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు టీ.జ్యోతి, పాలడుగు భాస్కర్, ఎస్వీ. రమ హాజరయ్యారు. జిల్లా మహాసభలను ఉద్దేశించి టి జ్యోతి, పాలడుగు భాస్కర్ మాట్లాడు తూ కేంద్రం మతోన్మాద దాడులను పెంచుతూ నిమ్న వర్గాలపై దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కేంద్రం లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రజల ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూల పాలన మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. నిజామాబాదు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో ముందుకు రావడం లేదన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకు ఇచ్చిన పసుపు బోర్డు హామీ ఏమైందని అన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దగ్గర సమాధానం లేదని విమర్శించారు. కేంద్రం నూత నంగా తీసుకోవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడంతో కార్మికులపై పని భారం పెరుగుతుందని, వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జనాభ లెక్కలను యుద్ధ ప్రాతిపదికనగా లెక్కించాలని కోరారు. అదేవిధంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరిందని, ఉద్యోగ కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పనిచేయాలని అన్నారు. కుల మతాల మధ్య వైశ్యామ్యాలు పెంచుతున్న బిజెపిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి 10నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు 6గ్యారెంటీలనూ అమలు చేయకుండా అభాసు పాలవుతుందని విమర్శించారు. జిల్లాలో బీడి పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రతతో అన్ని సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో చేర్చిన బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించకపోవడంలోని అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6పథకాలను అమలు చేయడంలో విఫలమవుతుందని, ప్రజల ఆగ్రహాన్ని నిలవరించకపోతే తగిన గుణపాఠం చెబుతామని రాష్ట్ర నాయకులు హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించుతామని దానికనుగుణంగా నిజామాబాదు జిల్లా మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. మహాస భలో అనేక తీర్మానాలను ప్రతినిధులు ఏకగ్రీ వంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా సెక్రెటరీ మెంబర్లు పెద్ది వెంకట రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, ప్రజానా ట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, జిల్లా నాయకులు సుజాత ,యేశాల గంగాధర్, రామ్మోహన్ రావు, కొండ గంగాధర్, నన్నెసాహెబ్, విఘ్నేష్, జంగం గంగాధర్, ప్రజానాట్యమండల జిల్లా కార్యదర్శి శిల్ప లింగం, శ్రీనివాస్, కటారి రాములు పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటిపల్లి

**సూర్య- బిక్కనూర్**



జిల్లా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు కడారి బలరాం కూతురు రజిత నిశ్చితార్థ వేడుకలు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఆదివారం నిర్వ హించారు. ఈ శుభకార్యానికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కుంట లక్ష్మారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు

## ఎల్ హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా గూగ్లోత్ వినోద్ కుమార్ నియామకం

**సూర్య రాజంపేట**



ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిత్రులు అయ్యారు లంబాడా హక్కుల పోరాట సమితి లో నూతనంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా రాజంపేట మండలానికి చెందిన నడమి తండా మాజీ సర్పంచ్ వినోద్ కుమార్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లాయ నాయక్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్ నియామక పత్రాన్ని అందించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ జాతి కోసం పాటుపడతారని చెప్పారు. త్వరలోనే జిల్లా కమిటీ. మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు అదేవిధంగా జీవో నెంబర్ 29 ను వెంటనే రద్దు చేయాలని పాతాజీవో 55 ను కొనసాగించాలని అన్నారు 29 జీవో ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలు నష్టపోతాయని వివరించారు. తనను కార్యదర్శిగా నియమించిన నాయకులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది...

## జర్నలిస్టు కాలనీలో స్వచ్ఛ భారత్

**సూర్య ఆర్మూర్**



పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వ హించారు. కాలనీలోని ఆలయం చుట్టూ ప్రక్కల పేరుకుపోయిన మొక్కలను తొలగించి శుభ్రం చేశా రు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంగణంలో రోడ్డుకు ఇరువైపులా పెట్టి ఉంచిన రాళ్లను తొలగించి వచ్చి పోయే వారికి సౌకర్యం కల్పించారు. స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్ర మం 67 వ వారానికి చేరుకుంది. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ మాట్లాడారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని చూడకుండా కాలనీ వాసులంతా ఐక్య మత్యంతో ఉండి స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని ఇతర కాలనీలలో ఇలాంటి కార్యక్ర మాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్ టి కుమార్, కొక్కెర భూమన్న, గడ్డం శంకర్, ఎర్ర భూమయ్య, కొంతం రాజు, గణేష్, రాజ్ కుమార్, అందాపూర్ సాయన్న, జీవన్, సుంకే నిశాంత్, కె.వి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య-బిక్కనూర్**



మండలానికి చెందిన ఇద్దరూ లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. మండలంలోని రామేశ్వర్ పల్లి కి చెందిన మధుసూదన్ రెడ్డి, ర్యాట్లపల్లికి చెందిన మధుసూదన్ రెడ్డి ఇద్దరూ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, రామేశ్వర్ పల్లి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, నాయకులు గాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మద్దూరి రవి నాయకులు ఉన్నారు

## కొనుగోలు కేంద్రాలలో వెంటనే తూకాన్ని ప్రారంభించాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యపు కొనుగోల్లను ప్రారంభించి 11 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు రైతుల వద్ద తూకాన్ని వేయలేదని,బిఆర్ఎస్ యూత్ విభాగపు మండల ఉపాధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పంట చేతి కంది 15 రోజులు గడుస్తున్న కొనుగోలు చేయకపోవడంతో, రైతులకు అప్పులు పెరిగి దళారులకు అమ్మే పరిస్థితి ఏర్పడిందని, వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేనిచో బిఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు

**సూర్య మాచారెడ్డి**



మాచారెడ్డి మండలంలోని చుక్కపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో ఆదివారం విద్యార్థులకు సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి మూల బావిలో స్నానా లు ఆచరించి తలనీలాలు సమర్పించు కున్నారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని ఆలయ సన్నిధానం లో ఉన్న అల్లు బండను పట్టి పరీక్షించుకున్నారు. ఆలయ సన్నిధానంలో ఓడి బియ్యాలు కోసుకున్నారు వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసా దాలను అందజేశారు.

## ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మద్దతు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చాకలి శ్రీనివాస్ ఇటీవల అకాల మరణం చెందిన విషాద వార్త తెలుసుకున్నాము. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని సందర్శించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇస్తూ, అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ పర్యటన ఆయన ప్రజా సేవకు ప్రతీకగా నిలిచింది..

## కామ్రేడ్ డీవీకే విగ్రహావిష్కరణ పోస్టర్ల విడుదల

**సూర్య ఆర్మూర్**



భారత విప్లవోద్యమ కమ్యూనిస్టు యోధుడు ప్రజాపంతా మార్గదర్శి కామ్రేడ్ డీవీకే స్మారక విగ్రహావిష్కరణ పోస్టర్లను విడుదల చేశారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవరాం లు మాట్లాడారు. నక్సల్ బరి మొదటి తరానికి చెందిన విప్లవ నాయకుడు డీవీకే 53 సంవత్సరాల విప్లవోద్యమ నిర్మాణంలో అలుపెరగ కుండా ఉద్యమించిన వీరుడని కొనియాడారు. మిత వాదాన్ని వ్యతిరేకించే సమయంలో అతివాద ప్రమాదము ఉంటుందని గుర్తించి ప్రజలే చరిత్ర నిర్మాతలని ప్రజాపంత మార్గమని పార్టీలో అంతర్గతంగా అనేక సైదాంతిక పోరాటాలు కొనసాగించారు. ఈ నేపథ్యంలో అనేక అవమానాలకు అవహేళనకు గురైనా వెనుకడుగు వేయలేదని వారు గుర్తు చేశారు. నవంబర్ 9న కామ్రేడ్ డివికె విగ్రవిగ్రహావిష్కరణస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ నాయకుడు కామ్రేడ్ కేజీ రామ్ చందర్, ప్రజా సంఘ కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు ముత్తన్న, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్, రాజన్న, శేఖర్, ఠాకూర్, శ్రీనివాస్, నిఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ గాయం పుస్తకాన్ని అందజేసిన చాంద్ పాషా

**సూర్య మోర్తాడ్**



గల్ఫ్ బాధితుల పక్షాన గత రెండు దశబ్దాలుగా పోరాటం చేస్తున్న టి పి సి ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాషా రూపొందించిన గల్ఫ్ గాయం పుస్తకాన్ని మాజీ ఎం పి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ఎల్ సి జీవన్ రెడ్డి లకు అందజేయడం జరిగిందని ప్రకటన ద్వారా తెలిపారు. 2008 నుండి 2014 వరకు మధుయాష్కి గౌడ్ ఎం పి గా పార్లమెంట్ లో గల్ఫ్ బాధితుల పక్షాన గళం వినిపించిన సంగతి గుర్తు చేశారు. ధర్మపురి ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల సమక్షంలో గల్ఫ్ గాయం పుస్తకాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఒకే ఒక పాస్పోర్ట్ ఆఫీస్ ఉండేది అన్నారు. మధుయాష్కి చొరవ, ప్రోత్సాహంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని అన్ని పాత జిల్లా కేంద్రాల్లో పాస్పోర్ట్ ఆఫీస్ కౌంటర్స్ తెరవడం జరిగిందన్నారు. మధు యాష్కి గౌడ్ చొరవ వల్ల విదేశాలకు వెళ్లే వారికి బీమా సౌకర్యం 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. 2009 సంవత్సరంలో గల్ఫ్ బోర్డ్ స్థాపించడంతో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్లమెంటు స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నారై బోర్డు స్థాపించడం జరిగిందన్నారు. అప్పుడే ఇప్పటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఎన్ఆర్ఐ శాఖ మంత్రిగా నియమించడం జరిగిందన్నారు. అప్పుడు మొట్టమొదటిగా అన్ని జిల్లా కలెక్టరెట్లలో ఎన్నారై హెల్ప్ లైన్ స్థాపించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా జీవన్ రెడ్డి 2014లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది, గల్ఫ్ బాధిత కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా వచ్చేంతవరకు టిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేశారన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సాధ్యపడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎక్స్ గ్రేషియా విషయంలో సాధించడం జరిగిందన్నారు. స్వర్గీయ కొమిరెడ్డి రాములు 2009లో అసెంబ్లీ సమావేశాల్లో వాదించి గల్ఫ్ బాధితుల కుటుంబాలకు లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం కోసం జీవో నెంబర్ 256 బిల్లు అమలు చేయడం జరిగిందన్నారు. ఈ ముగ్గురు నాయకుల అండదండలతో రెండు దశాబ్దాలుగా గల్ఫ్ సమస్యలపై పోరాటం చేస్తూ ఒడిదొడుకులను అధిగమిస్తూ గల్ఫ్ గాయం పుస్తకాన్ని అందించడం జరిగిందన్నారు. నేను ప్రచురించిన పుస్తకాన్ని స్వీకరించినందుకు మధు యాష్కి గౌడ్ కు, జీవన్ రెడ్డి శ్రీధర్ బాబులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినట్లు ప్రకటనలో స్పష్టం చేశారు.

## తెలంగాణవాది డా.బాపురెడ్డి అస్తమయం

**సూర్య నిజామాబాద్**



తెలంగాణ అంటే తన ప్రాణం, తెలంగాణను ఎవరైనా విమర్శిస్తే తట్టుకోలేని శక్తి వ్యక్తి అతనే తెలంగాణవాది డా. బాపురెడ్డి. నిజామాబాద్ నగరంలో తెలంగాణ బాపన్నగా పిలువబడే డాక్టర్. బాపురెడ్డిక్యాన్సర్ వ్యాధితో పోరాడి ఓడిపోయారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి హైదరాబాద్ లో మృతి చెందారు. తాను ఏ పార్టీలో ఉన్న తెలంగాణ, అందులో నిజామాబాద్ అభివృద్ధి గురించి ఆలోచించే వారు తప్పా తన పదవుల గురించి కాదు. నిజామాబాద్ జిల్లా ప్రజలతో సుదీర్ఘకాలం సంబంధమున్న బాపురెడ్డికి ఇకలేరు. తెలంగాణ ఉద్యమంలో ఆది నుంచి పోరాడిన వ్యక్తిగా బాపురెడ్డి కి పేరుంది. టిఆర్ఎస్ ఏర్పడిన తొలి రోజుల్లో ప్రధాన పాత్ర పోషించారు. టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నిజామాబాదు జిల్లా పర్యటన సందర్భంగా బాపురెడ్డి ఇంట్లోనే మఖం వేసేవారు. కెసిఆర్ డాక్టర్ బాబు రెడ్డినీ బాపన్నగా పిలిచేవారు. టిఆర్ఎస్ లో రాజకీయ ప్రాధాన్యం లభించకపోవడంతో బిజెపిలో చేరి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఓడిపోయినప్పటికీ మోడీ పాలనపై కనబరిచేవారు. వైద్య పరంగా 45 సంవత్సరాలు జిల్లా ప్రజలకు వైద్య సేవలు అందించారు. వైద్య సేవలకు ఫీజు పరంగా కూడా సేవలందించారు.

## బాణాసంచా దుకాణదారులతో సమావేశం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పోలీస్ స్టేషన్ లో బాణసంచా దుకాణ దారులతో జిల్లా ఇంచార్జి సీపీ సింధూ శర్మ ఆదేశాలనుసారం సమావేశం నిర్వహించారు. దీపావళి పండగను పురస్కరించుకుని బాణసంచా దుకాణదారులు తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ అనుమతి పొందలని, నియమ నిబంధనలకు అనుగుణంగా షాప్స్ నడుపుకోవలని ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకట నారాయణ, బాణసంచా విక్రయదారులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారు

**- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి**

**సూర్య బీర్కూర్**



చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుని వారి కళలను సాకారం చేసుకుంటారని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. బీర్కూరు గ్రామపంచాయతీ ఆవరణలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ., బిచ్కుంద ఐటిఐ కాలేజీలో యువతీ యువకుల కోసం శిక్షణ నైపుణ్యాలు ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం ఐటిఐ ఏర్పాటు చేయడం జరిగిందని, పదవ తరగతి ఉత్తీర్ణత చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ పూర్తి చేసినవారు అనేక ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మెహబూబ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం, కాంగ్రెస్ నాయకులు బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కందకుర్తిలో పూజ్య ధర్మచారుల సమ్మేళనం

**సూర్య రెంజల్**



కందకుర్తిలో అహల్య బాయ్ హెూల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాలు సందర్భంగా పుస్తక ఆవిష్కరణను చేపట్టినట్లు తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్ జీ పేర్కొన్నారు. ఆదివారం సామాజిక సమరసత వేదికలో భాగంగా పూజ్య ధర్మచారుల సమ్మేళనని నిర్వహించి పుస్తక ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 250 క్రితం రాణి అహల్య బాయ్ వోల్కర్ శివాలయాన్ని కట్టించారని, 300 వ శతాబ్ది సందర్భంగా ఘాటుకు ఆమె పేరు అయినటువంటి రాణి అహల్య భాయ్ వోల్కర్ గా నామకరణోత్సవం మరియు ఆమె పేరున పుస్తక ఆవిష్కరణ చేపట్టడం ఎన్నో జన్మల సుకృతమన్నారు. హిందూ ధర్మ సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, భారతదేశ గౌరవాన్ని చాటాలన్నారు. అనంతరం కందకుర్తి గోదావరి నదికి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పీఠాలకు చెందిన సాధువులు, కొత్త సృజన్ కార్యదర్శి, జిల్లా కన్వీనర్ గంగ నరసయ్య, గజానంద్, విజయ్, గణపతి, బాల శేఖర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీలకు పిర్యాదు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని జీవీఎస్ కళాశాల ఎదుట ఉన్న రోడ్డు డివైడర్ ను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేయటం జరిగింది. ఈ విషయంలో విచారణ జరిపి కూల్చి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే కాకుండా ప్రమాదాలు జరగకుండా వెంటనే కూల్చివేతకు గురైన డివైడర్ ను నిర్మించాలని జిల్లా కలెక్టర్ కి , జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) కి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పిర్యాదు చేయటం జరిగింది.

## సంగీతామృతం కురిపించిన సంగీత విద్వాంసులు

**-ఆద్యంతం ఆకట్టుకున్న సంగీత కార్యక్రమాలు**

**సూర్య బోధన్**



లయ బ్రహ్మ, నాద బ్రహ్మ, సద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా జరిగాయి. బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోని శ్రీ రామాలయంలో శ్రీనివాస్ ప్రతాప, గౌరీ ప్రతాప్ కుటుం బ వంశస్థుల ఆధ్వర్యంలో ప్రతాప అన్న పూర్ణా, రామకృష్ణయ్యల జ్ఞాపకార్థం ఆదివారం త్యాగరాజు కీర్తనల ఆరాధ నోత్సవాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలు సంగీత ప్రియులను ఆద్యంతం అలరించాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి గా న్యాయమూర్తి శేషతల్ప సాయి, అతిథులుగా సీఐ వెంకటనారాయణ, రాకేష్ వైద్య, యాదవ రావు, కాసర్ల నరేష్, సంగీత విద్వాంసురాలు స్వప్నా రాణి తదితరులు పాల్గొన్నారు. 100 మంది సంగీత విద్వాంసులు తమ గానంతో అలరించారు.

## దామరంచ వద్ద కారు ద్విచక్ర వాహనం ఢీ

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో దామరంచ శివారులో ఆదివారం సాయంత్రం బెంగళూర్ నుండి వస్తున్న కోటగిరి గ్రామానికి చెందిన కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బీర్కూరు గ్రామానికి చెందిన అప్సర్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

## ఎస్ఎస్‌కే సమాజ్ రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

**సూర్య ఆర్మూర్**



ఎస్ ఎస్ కె క్షత్రియ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ విశ్వనాథ్ రిటైర్డ్ ఐపీఎస్ ను ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ క్షత్రియ సమాజ్ సభ్యులు హైదరాబాద్ వెళ్లి పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దేశ వ్యాప్తంగా క్షత్రియ సమాజ్ సభ్యులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ క్షత్రియ సమాజ్ సభ్యులు పండిత్ ప్రేమ్ , ఖాందేశ్ శ్రీనివాస్, పడాల్ గణేష్, దినేష్ వైద్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని బసవన్నపల్లి ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంలో, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే చోట సమావేశమయ్యారు. 20 సంవత్సరాల అనంతరం తిరిగి కలుసుకోవడంతో, ఆనాటి అనుభవాలు మరియు పాఠశాలలో గడిపిన అందమైన క్షణాలను పునస్మరించుకున్నారు.కుటుంబ బాధ్యతలు, వృత్తి జీవితాలు, వ్యక్తిగత విజయాలు వంటి విషయాలను పరస్పరం పంచుకుంటూ, పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ పునఃసంగమం ద్వారా పూర్వ విద్యార్థులు తమ జీవితాల్లో వచ్చిన మార్పులు, వాటిని ఎలా ఎదుర్కొన్నారో చెప్పుకుంటూ అనుభవాలను పంచుకున్నారు. పాత మిత్రులతో గడిపిన సమయం పాత జ్ఞాపకాలను వెలికితీసింది.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానిస్తూ, వారికి తమ ప్రేమాభిమానాలను అర్పించారు. పూర్వ విద్యార్థుల అభిమానంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో విద్యర్థులు గడ్డం రంజిత్ రెడ్డి.గడ్డం ధయాకర్.బగత్. సవిత స్వప్న శ్వేతా. విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొనడం జరిగింది..

## రహదారిపై అవసరం మేరకు మాత్రమే డివైడర్లను ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు

**సూర్య బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలో రహదారి పనులలో అవసరం లేని చోట యూటర్న్ ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు సంభవిస్తాయని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కొంత మంది వారి స్వార్థం కోసం డివైడర్ ఏర్పాటు చేయకుండా అడుపడుతున్నారని భవిష్యత్తులో వాహనదారులు ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని వారు తెలియచేసారు. కలెక్టర్ స్పందించి సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉన్నారు.

